W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

14-6-2025







## కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన ఎంపీ రవిచంద్ర

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.

07



## పంచాయతీ సమరానికి రంగం సిద్ధం

- అతి త్వరలో నోటిఫికేషన్ మూడే దశల్లో ఓట్ల యుద్ధం
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ వ్యూహాత్మక ఎత్తుగడ
- ఖమ్మంలో ఎంపీటీసీ స్థానాలతో కూడిన రాజకీయం

05



07

## ఖమ్మంలో కరోనా అనుమానాలు

- బొప్పరం వృద్ధురాలు జీజీహెచ్‌లో చికిత్స
- వైరల్ లక్షణాలు.. వైద్యుల స్పష్టత
- సూర్యాపేట వృద్ధురాలికి ఖమ్మం వైద్యులు సేవలు
- ముందస్తుగా జాగ్రత్త చర్యలు

ఖమ్మంలో కరోనా అనుమానం కలిగించే ఘటన కలవరపరిచింది. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన బొప్పరం గ్రామానికి చెందిన బుచ్చమ్మ (వయస్సు 75) అనే వృద్ధురాలు ఇటీవల కాళ్లకు తీవ్రమైన వాపులతో బాధపడుతూ ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు.

# రైతన్నకు మంత్రి తుమ్మల గుడ్ న్యూస్

**ఈ నెల 25లోపు రైతు భరోసా విడుదల** | **పామాయిల్ సాగు ద్వారా ఆదాయం పెంపు లక్ష్యం**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు గుడ్‌న్యూస్ చెప్పారు. రైతు భరోసా సాయాన్ని ఈ నెల 25లోపు జమ చేస్తామని స్పష్టం చేశారు. భూ కమతాల ప్రకారమే రైతు భరోసా లబ్ధిదారులను నిర్ణయిస్తామని వెల్లడించారు. పది ఎకరాలకు లోపే భూములున్న రైతులకు సాయాన్ని అందిస్తామని తెలిపారు. అంతేకాదు, అతి త్వరలోనే రైతు కూలీలకూ ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు

రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే పీడీ యాక్ట్ కూడా పెట్టేందుకు ప్రభుత్వం వెనుకాడదన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతుకు తీరని నష్టం వాటిల్లుతోందని, ఇలాంటి సంఘటనల పునరావృతం కాకుండా పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో నిర్బంధ చర్యలు చేపడతామన్నారు.



03

# ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల



**ఖమ్మం,మహా:** అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు.

మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్



**ఖమ్మం,మహా:** ఖమ్మం జిల్లా కలెక్టర్ గా అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్ గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి ని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

# 13 మొబైల్ రికవరీ

### ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2276 మొబైల్ ఫోన్లను రికవరీ





**ఖమ్మం, మహా:** పోగొట్టుకున్న13 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు తెలిపారు. పోగొట్టుకున్న,చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు నాలుగు లక్షల విలువ గల 13 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే 4483 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు సి ఇ ఐ ఆర్ పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2276 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు.

# భూ భారతి చట్టంపై అవగాహన



**ఖమ్మం, మహా:** ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముజామిల్ సేవలకు తుమ్మల ప్రశంస



**ఖమ్మం, మహా:** బదిలీపై వెళ్లనున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్‌కు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘన సన్మానం చేశారు. మంత్రి తుమ్మల తన స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో ముజామిల్ ఖాన్ నిర్వహించిన ప్రజోపయోగ అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... “ఖమ్మం జిల్లాలో ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకుని, పరిపాలనలో పటిమ చూపిన ముజామిల్ ఖాన్ సేవలు స్మరణీయంగా నిలిచిపోతాయి. అధికారిగా ప్రజలతో నేరుగా మమేకమై పని చేయడంలో ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమైనది. సంక్షేమ పథకాల అమలు, వ్యవసాయ రంగ అభివృద్ధిలో ఆయన కృషి విశేషం” అన్నారు.

03
FOLLOW: @ANNTELUGU
14-6-2025
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదం వెల్లువిరియాలి




**నేలకొండపల్లి, మహా:** అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదం వెల్లు విరియాలని ఐసీడీఎస్ ఏసీడీపీఓ జె.రత్నకుమారి సూచించారు. మండలం లోని చెరువుమాధారం అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరం కొత్తగా చేరిన వారికి అక్షరాభ్యాసం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాలలో ఆకు కూరలు, కూరగాయాలు, ఆహ్లాదం పరిచే మొక్కలను నాటాలని సూచించారు. కేంద్రాలకు వచ్చే వారికి పచ్చని తివాచీ స్వాగతం పలుకుతున్నట్లు పచ్చటి మొక్కలను పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అమ్మ మాట... అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా కేంద్రాలలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 2-4 ఏళ్ల పిల్లలను కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. 5 ఏళ్లు దాటిన వారిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడీ టీచర్స్ కోటేశ్వరీ, శారధ, చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాప్ అవుట్ విద్యార్థుల వివరాలు సేకరించండి



**టేకులపల్లి,మహా:** మండలం బర్లగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్భంగా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్ విద్యార్థులకు గుర్తించి వారిని పాఠశాలల్లో చెరిపించే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాల పునః ప్రారంభం విద్యార్థులకు పార్టీ పుస్తకాలు నోట్ బుక్ పంపిణీ పై విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు అనంతరం కాలినడకన తిరుగుతూ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# దోమలు నివారించేందుకు మందుల పిచికారి



**టేకులపల్లి - మహా:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశానుసారం మండలంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బిసి బాలుర ఆశ్రమ పాఠశాల, కస్తూరి బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్, బీసీ బాలుర హాస్టల్, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, కోయగూడెం ఆశ్రమ పాఠశాల, గంగారం ఆశ్రమ పాఠశాలల్లో గొత్తి కోయ గుంపులు ఉన్న సిద్ధారం మోట్లగూడెం నాగారపు జోగు గ్రామాలలో మలేరియా నివారణకు తీసుకునే ముందస్తు చర్యలలో భాగంగా గృహము లోపల పిచికారి చేసే ఆల్ఫా సైఫర్ మిత్రిన్ అనే మందును పిచికారి చేయడం జరిగింది ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, దోమ పుట్టకుండా మరియు కుట్టకుండా, సీజనల్ వ్యాధులపై, మంగళవారం శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది

# సింగరేణి స్థలం అక్రమణ - అడ్డుకున్న అధికారులు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (మహా):** కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ఏరియాలో సింగరేణి స్థలంలో అనుమతి లేకుండా వ్యాపారస్తులు కూరగాయల దుకాణాల కోసం అక్రమంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా పనులు మొదలుపెట్టే ప్రదేశంలో "ఈ స్థలము సింగరేణిది" అనే బోర్డు పెట్టడానికి ఎస్టేట్ మరియు సెక్యూరిటీ సిబ్బంధి వెళ్లగా వ్యాపారస్తులు ఈరోజు స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడతామని, వ్యాపారస్తుల నాయకులు నగేష్ మాకు "రెండు రోజులు సమయం ఇవ్వాలని" కోరారు, రెండు రోజుల్లో సరియైన పత్రాలు చూయించని యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ , జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, జమేదార్లు మరియు సిబ్బంది మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు మంత్రి తుమ్మల గుడ్ న్యూస్

**ఈ నెల 25లోపు రైతు భరోసా విడుదల.. పామాయిల్ సాగు ద్వారా ఆదాయం పెంపు లక్ష్యం**

**ఖమ్మం, మహా:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు గుడ్‌న్యూస్ చెప్పారు. రైతు భరోసా సాయాన్ని ఈ నెల 25లోపు జమ చేస్తామని స్పష్టం చేశారు. భూ కమతాల ప్రకారమే రైతు భరోసా లబ్ధిదారులను నిర్ణయిస్తామని వెల్లడించారు. పది ఎకరాలకు లోపే భూములున్న రైతులకు సాయాన్ని అందిస్తామని తెలిపారు. అంతేకాదు, అతి త్వరలోనే రైతు కూలీలకూ ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎరువుల కొరత ఉండదన్న మంత్రి

శుక్రవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడిన తుమ్మల, ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో కూడా తాను ఈ విషయంపై చర్చించానని, లేఖలు రాశానని వెల్లడించారు. యూరియాను అధికంగా వాడటం వల్ల మట్టి సామర్థ్యం తగ్గుతోందని, ఇకపై నేచురల్ ఫార్మింగ్ విధానాలవైపు రాష్ట్రం అడుగులు వేస్తుందని వివరించారు.

## నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు.

రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే పీడీ యాక్ట్ కూడా పెట్టేందుకు ప్రభుత్వం వెనుకాడదన్నారు. నకిలీ విత్తనాల వల్ల రైతుకు తీరని నష్టం వాటిల్లుతోందని, ఇలాంటి సంఘటనల పునరావృతం కాకుండా పోలీస్, వ్యవసాయ శాఖల సమన్వయంతో నిర్బంధ



చర్యలు చేపడతామన్నారు.

## పురుగుల మందుల మోతాదు పెరగటం ఆందోళనకరం

తమ తండ్రి హయాంలో ఎలాంటి పురుగుల మందులు వాడకుండానే వ్యవసాయం జరిగేదని తుమ్మల గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం అధిక పరిమాణంలో పురుగుల మందులు వాడటం వల్ల ఆరోగ్యపరంగా, పర్యావరణపరంగా నష్టాలు చేకూరుతున్నాయని తెలిపారు. యూరియాపై కేంద్రం రూ.1.70 లక్షల కోట్ల సబ్సిడీ ఇస్తున్నప్పటికీ, రైతులు దీన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు.

## పామాయిల్ సాగుపై కేంద్రం నుంచి సహకారం

రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు జరుగుతోందని తుమ్మల వివరించారు. త్వరలోనే ప్రధానమంత్రిని కలిసి పామాయిల్ సాగుకు మరిన్ని సబ్సిడీలు, మద్దతు ధర గురించి వినతులు చేయనున్నట్లు చెప్పారు. త్వరలో పామాయిల్‌కు కనీస మద్దతు ధర (ఎంజీపీ) విధానం అమల్లోకి వస్తుందని ప్రకటించారు. పామాయిల్ సాగు పెరిగితే రైతులకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశముందని తెలిపారు.

## వంగడాలకు అంతర్జాతీయ డిమాండ్

ఈ ఏడాది ఆరు రకాల వంగడాలను ఇతర దేశాలు దిగుమతి చేసుకున్నాయని వెల్లడించారు. విదేశీ మార్కెట్లో తెలంగాణ పంటలకూ విశేష గిరాకీ పెరుగుతున్నదని, రైతులకు ఇది మంచిసందేశమని అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి రైతులకు మార్కెట్ అనలిసిస్, ఎగుమతుల గైడెన్స్ అందించేలా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు దిశానిర్దేశం ఇచ్చామని తెలిపారు.

## పదవులు కష్టపడ్డవారికే ..!



తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రతినిధిత్వం నుంచి పార్టీలో పదవుల వరకు ప్రతి అంశంపై సమగ్రంగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికే పదవులు లభిస్తాయని స్పష్టంగా చెప్పారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమవుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పార్టీలో త్యాగం చేసే వారిని నెగ్గదీసే తత్వమే కాంగ్రెస్‌కు ఉంది. మీరు పార్టీలో మీ కృషిని చూపిస్తే, పదవులు తప్పకుండా వస్తాయి. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజునుంచి అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ మంత్రివర్గాన్ని నిర్మించారు. ఇది సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే ప్రగతిశీల పాలనకు నిదర్శనం," అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఉద్దేశించి ఆయన సూచనలూ స్పష్టంగా ఉండటం గమనార్హం. "ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో రఘునాథపాలెం మండలంలోని ప్రతి పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని మనం కట్టుబడాలి. మీరు సాధిస్తే, మేమిచ్చిన పదవులు గౌరవవంతంగా నిలుస్తాయి. ఇది పార్టీకి గౌరవం, మాకూ సంతృప్తి," అని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యల మధ్య రాజకీయ సందేశం స్పష్టంగా ఉంది పదవులు హక్కుగా కాదు, కృషికి ప్రతిఫలంగా వస్తాయి. ప్రతి వర్గానికీ సమానత ఇచ్చే ప్రభుత్వం, పేదల పక్షంగా నిలిచే కాంగ్రెస్, సామాజిక న్యాయం కోసం కులగణన ఇవన్నీ కలిపితే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తలపెట్టిన సమగ్ర విజయానికి బలమైన శిలలుగా మారనున్నాయి.

# భవిత కేంద్రాలను సుందరీకరణ చేస్తాం

## బడిబాట ద్వారా పిల్లల నమోదు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి

- జిల్లాలో 59 పాఠశాలలో ఇంకా పిల్లలు చేరని పాఠశాలలు ఉన్నాయి
- పాఠశాలలను తనిఖీ చేసిన సీఎంఓ వై.రాజశేఖర్



**నేలకొండపల్లి, జూన్ 13 మహా:** జిల్లాలో ఉన్న భవిత కేంద్రాలను సుందరీకరణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు సీఎంవో వై.రాజశేఖర్ అన్నారు. మండలం లోని మంద్రాజుపల్లి, నేలకొండపల్లి, బోదులబండ ప్రభుత్వ పాఠశాలలు, సింగారెడ్డిపాలెం లోని భవిత కేంద్రం ను శుక్రవారం తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి ని పరిశీలించారు. బడిబాట కార్యక్రమం గురించి స్థానిక ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు..... జిల్లాలో 22 భవిత కేంద్రాలు ఉండగా..వాటిలో 8 – మండలాలలో పక్కా భవనాలు ఉన్నట్లు తెలిపారు. పక్కా భవనాల .మరమ్మతులకు రూ.50 లక్షలతో చేపట్టనున్నట్లు తెలిపారు. భవిత . కేంద్రాలకు వచ్చే దివ్యాంగుల కు ఇంటి వద్ద నుంచి కేంద్రాల కు తీసుకరావటం, తీసుకపోవటం కోసం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా డేటా కోసం సర్వే చేస్తున్నట్లు తెలిపారు. భవిత కేంద్రాలకు మెటిరియలన్ చేర్చినట్లు తెలిపారు. కేంద్రాలు ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్రాలలో పని చేసే ఐఈఆర్పీ మొత్తం 42 మందికి గాను. 13 మంది మాత్రమే ఉన్నారని,మిగతా ఖాళీలను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఫిజియోథెరీఫీ కి అవసరమైన వైద్యులను కూడ నియమించినట్లు పేర్కొన్నారు. బడి బాట ద్వారా 1216 పాఠశాలలో ఇప్పటి వరకు 3,985 మంది విద్యార్థులను చేర్పించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 59 పాఠశాలలో ఒక్క విద్యార్థి కూడ చేరని పాఠశాలలు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీటిలో 10 పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ప్రత్యేక కార్యచరణ ను రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్య, భోజనం ను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తొర్తి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే చొరవతో బోరు నిర్మాణం

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం రూప్లాతండా ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో శుక్రవారం బోరు నిర్మాణం చేశారు. ఆలయం వద్ద చేతిపంపు (బోర్) లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడతారని గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ దఅష్టికి తేవటంతో స్పందించిన ఎమ్మెల్యే బోరు నిర్మాణానికి మండల అధికారులను ఆదేశించారు. బోరు నిర్మాణానికి రూప్లాతండాకు చెందిన భూక్యా రాందాస్ అనే రైతు తన తండ్రి భూక్యా చంద్యా జ్ఞాపకార్థం ఆర్థిక సాయం అందించగా అధికారులు బోరుకు సంబంధించిన మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాందాస్, భూక్యా రాంబాబు, నూనావత్ వస్రాం, భూక్యా బాలు, కున్సోత్ సక్రు,నూనావత్ చంద్రు, భూక్యా లక్ష్మణ్, గుగులోత్ వీరన్న, భూక్యా వాల్యా, నూనావత్ సంతు, భూక్యా మోహన్, నునావత్ గన్యా తదితరులు పాల్గొన్నారు.



## బోనమెత్తిన సామ్యతండా వాసులు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం సామ్యాతండాలో ముత్యాలమ్మతల్లి ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం ఆలయ చైర్మన్ దారావత్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ముత్యాలతల్లికి బోనాల సమర్పించారు. బోనాల సందర్భంగా డప్పువాయిద్యాలు, డీజే సౌండ్‌తో నృత్యాలు చేస్తూ బోనాల ఊరేగింపు జరిపారు. గ్రామదేవతల్కెన బద్రాయి, ముత్యాలమ్మ తల్లులకు అభిషేకాలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఈసందర్భంగా ముత్యాలమ్మతల్లి ఆలయ నిర్మాణానికి రూ. లక్ష సాయం అందించిన దాతలు గుగులోత్ అనిల్ – లక్ష్మిస్వరూప దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ దారావత్ కళ్యాణ్, కోశాధికారి రాంబాబు , వైస్ చైర్మన్ లావుడియా నాగేష్, గుగులోత్ రాజేష్, వాంకుడోత్ మహేష్ , బన్సీలాల్, గుగులోత్ కిరణ్ పాల్గొన్నారు.

## బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి



**ఖమ్మం, మహా:** శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనంగా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాంకర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవత్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరసయ్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**చింతకాని, జూన్12(మహ):** చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థల దాత మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ చైర్మన్ గుండ్ల సౌజన్య మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల మొదటి రోజు పుస్తకాలు , నోట్ బుక్స్ యూనిఫామ్ పంపిణీ చేయడం అనేది గొప్ప విషయం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేర్పించేదుకు కృషి చెయ్యాలని అన్నారు.గత విద్యా సంవత్సరంలో 100% ఉత్తీర్ణత వచ్చిందని అలాగే ఈ విద్యా సంవత్సరంలో కూడా పదవ తరగతి ఫలితాలు 100శాతం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల స్థల దాత మాజీ సర్పంచ్ పర్చ రామచంద్ర రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెట్టి రాంబాబు , ఉపాధ్యాయులు పుల్లారావు, మంజుల , నాగేశ్వరావు, అంజత్ ఖాన్,పూర్ణ చంద్రరావు, సుధ రాణి, ఉషా పాల్గోన్నారు.

## పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**కారేపల్లి, మహా:** కేసీఆర్ ఫామ్ హౌస్‌లో జారి పడి కాలుకు గాయమైన ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. హైదరబాద్ యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఎమ్మెల్సీ తాతా మధుసూధన్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణుగోపాల్, ముత్యాల వెంకటప్పారావు, ఉన్నం బ్రహ్మయ్యలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసు కున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాస్పిటల్ వచ్చారు. కేటీ ఆర్‌ను ఖమ్మం బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ప్రజాసమస్యలపై పోరాడాలని, కాంగ్రెస్ అసమర్ధత పాలనపై ప్రజలకు వివరించాలని నాయకులను కేటీఆర్ ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.

## ఇంటర్‌లో సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమిష్టి కృషితో ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించటం జరిగిందని ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన విలేకరులసమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నతాధికారుల మన్నలను పొందామన్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు నూతనంగా 123 ప్రవేశాలతో జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. 200 ప్రవేశాల లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కళాశాలలో సెల్ ఫోన్ నిషేధం, సమయాపాలన, డ్రస్ కోడ్, క్రమశిక్షణతో విద్యా బోధన చేస్తున్నామన్నారు. కశాశాలలో విద్యార్థులకు సివిల్, గ్రూప్స్ వంటి కాంపిటేటీవ్ పరీక్షలకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు.

# స్థానిక సమరానికి సిద్ధం

**అతి త్వరలో నోటిఫికేషన్ త్వరలో నోటిఫికేషన్... మూడే దశల్లో ఓట్ల యుద్ధం**

- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ వ్యూహాత్మక ఎత్తుగడ
- ఖమ్మం లోఎంపీటీసీ స్థానాలతో కూడిన రాజకీయం




**ఖమ్మం, మహా:** పంచాయతీ ఎన్నికలు మళ్లీ ప్రజాప్రతినిధుల పాలనకు తెరతీసే సమయం ఆసన్నమై నది. అతి త్వరలో పల్లెటూరుకు నోటిఫికేషన్ రానున్నదని రాజకీయ ప్రముఖులు ప్రకటించడంతో, క్షేత్రస్థాయిలో మరో మారు స్థానిక పోరు ఆసక్తిని రేకెత్తించే విధంగా ఏర్పడింది. గత ఏడాదిన్నర నుంచి పాలకమండళ్లు లేని ఖాళీ పరిస్థితి, కేంద్ర నిధుల నిలిపివేత, గ్రామస్థాయి అభివృద్ధిలో కుంటుపాట్లు ప్రజల్లో అసంతృప్తికి దారి తీసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ఎన్నికల కోసం సన్నద్ధమయ్యారు. ఇక ఎన్నికల రంగంలోకి దిగే కాంగ్రెస్ పార్టీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కార్డు వేయడం, ఎంపీటీసీ స్థానాల పునర్విభజన వంటి అంశాలు కీలకంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక అంశాలపై విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్, గ్రామస్థాయి ఎన్నికలతో వ్యతిరేకతను తగ్గించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఖమ్మం జిల్లాలో మూడు దశల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు ప్రాంతీయ రాజకీయాలకు దిశానిర్దేశం చేయనున్నాయి. తెలంగాణ పంచాయతీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తవుతున్న వేళ, ఖమ్మం జిల్లాలో మూడు దశల్లో జరిగే ఈ ప్రజాస్వామిక సమరం రాష్ట్ర రాజకీయాలను ఓ కొత్త మలుపు తిప్పబోతోంది. ఇప్పటికే జిల్లాలోని 589 గ్రామ పంచాయతీలు, 5,398 వార్డులు, 307 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు సిద్ధమయ్యాయి. మొత్తం ఓటర్లు 8,64,702 మంది కాగా, వీరిలో పురుషులు 4,18,151, మహిళలు 4,46,527, థర్డ్ జెండర్ ఓటర్లు 24 మంది ఉన్నారు. పాలక మండళ్ల గడువు ముగియడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు నిలిచిపోయాయి. దీంతో గ్రామీణ అభివృద్ధి పనులు నిలిచిపోయినట్టయినాయి. పంచాయతీలు సక్రమంగా పనిచేయకపోవడమే కాదు, గ్రామాల్లో పాలను కూడా కొరత ఏర్పడిన పరిస్థితి. ప్రజలు మండిపడుతుండగా పాలకులు మాత్రం కాలయాపన చేస్తుండటంపై విమర్శలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితుల్లో పంచాయతీ ఎన్నికలను త్వరితగతిన ముగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును శాసనసభలో ఆమోదించగా, కేంద్రంలో కూడా ఇలాంటి బిల్లు రావాలంటూ తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి పెడుతోంది. ఈ సమయంలో బిల్లును ఆమోదించకపోతే కూడా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ 42 శాతం సీట్లు బీసీలకు కేటాయిస్తూ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉంది. ఇది బీసీ ఓటర్లను ఆకర్షించేందుకు ఓ వ్యూహాత్మక ఎత్తుగడగా భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.

## నేడు కారేపల్లికి విద్యుత్ సరఫరా నిలివేత

**కారేపల్లి, మహా:** కారేపల్లి క్రాస్ రోడ్‌లోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో కారేపల్లి టౌన్ ఫీడర్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం కారేపల్లి, రామలింగాలపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వెంట్ చెట్లు కొమ్మలు నరకటం, లైన్ రిపేరు పనులను చేయటం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 తర్వాత విద్యుత్ సరఫరాను పునరుద్దించటం జరుగుతందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసిన టిజీఓ ఖమ్మం జిల్లా



**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకముగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పని చేద్దాము జిల్లాకు మంచి పేరు తీసుకురావడానికి మీరందరూ సహకరించాలని కోరినారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి పూల మొక్కతో జిల్లా కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో టీ జి ఓ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సూరంపల్లి రాంబాబు డాక్టర్ శ్రీనివాస్ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి కలెక్టరేట్ ఏవో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి



**కూసుమంచి, జూన్ 13, మహా:** విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. శుక్రవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. మండలంలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారన్నారు. అదే స్ఫూర్తితో ఈ నెల 19 వరకు బడిబాట నిర్వహించి ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు. గత ఏడాదికంటే అధికంగా పాఠశాలలో నమోదు పెంచిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. సమయపాలన పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీళ్లచెర్వు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోటు శ్రీనివాస రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరాభ్యాసం

**కూసుమంచి, జూన్ 13, మహా:** ప్రభుత్వ బడులలో ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించాలని ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని కూసుమంచి ఎస్సీ కాలనీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు తేజావత్ భాస్కర్ ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా, సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లిదండ్రులకు బడి ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, స్వరూప, విజయ కుమారి, అనిత సీఆర్పీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, ఎస్కే జాఫర్ తదితరులు పాల్గొన్నారు.






## రోడ్ ప్రమాదంలో వ్యక్తి మృతి



**ఇల్లెందు ,మహా:** ఇల్లెందు మండలం అందుగుల బోడు సమీపంలో గుండాల ప్రధాన రహదారి పై శుక్రవారం జరిగిన రోడ్ ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.ఇల్లెందు పట్టణానికి చెందిన పిల్లి ఏసుదాసు (శ్రీనివాసరావు) తన మూడో కూతురు వివాహం కార్డులు పంచడానికి ద్విచక్ర వాహనం పై గుండాల వైపు వెళ్ళాడు. కార్డులు పంచి తిరిగి వసుండగా అందుగుల బొడు వద్ద రోడ్ పై కోతులు అడ్డం రావడం తో ద్విచక్ర వాహనం అదుపుతప్పి అడవిలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో శ్రీనివాస్ రావు మృతి చెందాడు.కాగా మూడు రోజుల్లో కూతురు పెళ్లి జరుగుతుందన్న ఆనందంలో ఉన్న ఆ కుటుంబంలో విషాదఛాయలుఅలుముకున్నాయి.

## జూలూరుపాడులో పల్టీ కొట్టిన కారు



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 13 (మహా):** జూలూరుపాడులో శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖమ్మం వైపు నుంచి కొత్తగూడెం వెళు_న్న ఓ కారు డివైడర్ను ఢీ కొని పల్టీ కొట్టింది. సమయానికి కారులో రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కారు నడుపుతున్న వ్యక్తికి ప్రాణాపాయం తప్పిందని స్థానికులు తెలిపారు . కారులో వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించారు.



# ప్రజాక్షేత్రంలో పనిచేస్తూ పార్టీని బలోపేతం చేయాలి

## బిసిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పిలుపు

**కామేపల్లి :, మహా:** శుక్రవారం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు వైరా డివిజన్ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం వ్యవహరించారు. శిక్షణ తరగతులను సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ప్రారంభించి మాట్లాడుతూ. సిపిఎం పార్టీ కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజాక్షేత్రంలో ఉంటూ పని చేయాలని పార్టీని పెంచేదానికి కృషి చేయాలని ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ సమీకరించి పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతం పేరుతో ప్రజలను చీలుస్తూ రాజ్యాంగాన్ని కాల రాస్తుందని విమర్శించారు. రాష్ట్ర సీనియర్ నాయకులు సిపిఎం రాష్ట్ర కమిటీ సీనియర్ నాయకులు పి సోమయ్య పార్టీ కార్యక్రమం సిపిఎం విశిష్టత అనే అంశాన్ని బోధించు వర్గ పోరాటాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా సిపిఎం శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం పార్టీ ప్రతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర ,జిల్లా నాయకత్వం పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, తాళ్ల పల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,కే నరేంద్ర, దొంతబోయిన నాగేశ్వరావు, చింత నిప్పు చలపతిరావు, మచ్చా మణి, చెరుకుమలి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, బాధవత్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# మక్కాయాత్రకు ఇల్లందు నుండి కాలి నడకన వెళ్లిన జనాబ్ ఆబిద్ కి సన్మానం



**ఇల్లెందు, మహా:** ఇస్లాం మత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మించిన ముస్లింల పవిత్ర స్థలం మక్కా కి ఇల్లందు పట్టణం నుండి కాలినడకన వెళ్లి క్షేమంగా తిరిగి వచ్చిన జనాబ్ ఆబిద్ ,నీ భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ ముస్లిం మైనార్టీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం నందు జనాబ్ ఆబిద్ నీ ఘనంగా సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ మక్కా యాత్రను ఇస్లాం లో చాలా పవిత్రమైన యాత్రగా భావిస్తారని, ముస్లింలలో ప్రతి ఒక్కరు తమ జీవితకాలంలో ఒక్కసారి అయినా మక్కా కు వెళ్లి హజ్ యాత్రను పూర్తి చేయాలని భావిస్తారని అన్నారు. ఈ యొక్క యాత్రకు ఇస్లాంలో చాలా ప్రాముఖ్యత ఉందని కొనియాడారు. ముస్లిం నగరాల్లో అత్యంత పవిత్రమైన మరియు ఇస్లామత స్థాపకుడు మహమ్మద్ ప్రవక్త జన్మించిన స్థలం మక్కా యాత్రకు ఇల్లందు నుండి కాలినడకన చేరుకోవడం అనేది ఆధ్యాత్మిక విషయమని అన్నారు. ఈ కార్యక్ర మంలోభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులుసిలివేరి సత్యనారాయణ, 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను,టి బి జి కే ఎస్ నాయకులు, ఎస్ రంగనాథ్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, చోటి మియా, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ పాల్గొన్నారు.

# మార్గదర్శిని స్కూల్ నూతన భవనం ప్రారంభం




**ఇల్లెందు, మహా:** పట్టణంలోని 14వ నెంబర్ బస్తీలో గల మార్గదర్శిని హై స్కూల్ నూతన భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లందులో నాణ్యమైన విద్యను తక్కువ ఫీజుతో అందించడం సంతోషకరమన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య నేర్పించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మార్గదర్శిని పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలవడమే ఈ పాఠశాల విద్యకు నిదర్శనమని తెలిపారు. ముందుగా పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, కొంగర బ్రహ్మం, దమ్మాలపాటి నాగేంద్రబాబు, కృష్ణార్జున రావు, టెస్మా రాష్ట్ర నాయకుడు తుమ్మలపల్లి ప్రసాద్, టెస్మా డివిజన్ అధ్యక్షుడు వెంకటస్వామి, హైదరాబాద్ ఆదిత్య కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ డా. సుధాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, అంకపాక నవీన్, ఎర్ర ఈశ్వర్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

### వరద ప్రభావిత ప్రాంతానికి సందర్శించిన
# విపత్తు సహాయ దళం

**మధిర,మహా:** మధిర మునిసిపాలిటీలోని దిగువ స్థాయి వరద ప్రభావిత ప్రాంతాన్ని (అంటే హనుమాన్ కాలనీ ముస్లిం కాలనీ) తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి రాష్ట్ర విపత్తు సహాయ దళం బృందం సందర్శించి, ఆ ప్రాంతంలోని ప్రజలతో సంభాషించి, వరద సమయంలో ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో సూచనలు ఇచ్చింది. చిలుకూరు గ్రామంలో ఉన్న కట్టలేరు నది మరియు వైరా నదుల విలీన ప్రదేశాన్ని కూడా ఈ బృందం సందర్శించింది.





# విద్యుత్ లైన్‌లో సమస్యలను త్వరగా గుర్తించే యంత్రాలు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో విద్యుత్ అంతరాయాలను త్వరగా గుర్తించి, సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కొత్త యంత్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్కిల్ విద్యుత్ అధికారి శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి చెప్పారు. ఇవి "లోప సూచిక పరికరాలు" (ఫాల్ట్ ప్యాసేజ్ ఇండికేటర్లు)గా పిలుస్తారు. ఇవి విద్యుత్ లైన్‌లో ఎక్కడ సమస్య వచ్చిందో వెంటనే తెలియజేస్తాయి. దాంతో లైన్ మొత్తం తిరగకుండా, ఏ ప్రదేశంలో సమస్య ఉందో అక్కడికే వెళ్లి మరమ్మత్తు చేయవచ్చు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో 33 కిలోవోల్ట్ లైన్లలో 78 చోట్ల, 11 కిలోవోల్ట్ లైన్లలో 170 చోట్ల ఈ పరికరాలను అమర్చడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ యంత్రాల వల్ల విద్యుత్ సమస్యలు తక్కువ సమయంలో పరిష్కారమవుతాయని, ప్రజలకు మెరుగైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. విద్యుత్ శాఖ సాంకేతిక పరిజ్ఞానంతో మంచి సేవలు అందించేందుకు కృషి చేస్తోందన్నారు.

# ఆర్టీసీ ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయండి



**ఇల్లెందు , మహా:** ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4వ మహాసభలు జూన్ 21,22 తేదీలలో ఖమ్మం నగరంలో జరుగుతున్న నేపధ్యంలో శుక్రవారం ఇల్లందు ఆర్టీసీ డిపో వద్ద ఆహ్వాన సంఘం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆర్టీసీ ఇల్లందు డిపో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఐ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, డిపో కార్యదర్శి జే ఉపేంద్ర చారి లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ ఏర్పడ్డ నాటినుండి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పైన ఎస్ డబ్ల్యు ఎఫ్ స్పందిస్తున్నది అంతే కాకుండా ఆ సమస్యల పరిష్కారానికి తనవంతుగాపరిష్కారాలు,ప్రత్యామ్నాయాలు,ప్రజలు, ప్రభుత్వం , యాజమాన్యాల ముందు ఉంచి వాటి అమలుకై ఆందోళనాపోరాటాలుచేస్తోందన్నారు. తాళ్లూరి,అంజి, కృష్ణ, నసీరుద్దీన్, పీ ఎల్ రావు సయ్యద్ అలీ,కోటయ్య, సీ ఎస్ రావు, ఎస్కే బాషా,కాంతారావు, పీ ఎస్ నారాయణ,లక్ష్మీ భవాని తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య జిల్లా కార్యాలయ భవనము కొరకు విజ్ఞాపన

**ఖమ్మం టౌన్, మహా:** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జిల్లా ఆఫీసు నిర్మాణం కొరకు ప్రభుత్వపరంగా 2000 గజాల స్థలం కేటాయించవలసిందిగా ఖమ్మం నియోజకవర్గ శాసనసభ సభ్యులు , తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు క్యాంప్ ఆఫీస్ లో మెమోరాండం ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు , తక్షణ మాజీ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు (సూరి) , ప్రధాన కార్యదర్శులు వనమా కిరణ్ కుమార్ , గోళ్ళ రాధాకృష్ణమూర్తి , వనమా విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కేటీఆర్‌కి ఏసీబీ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుకు ఏసీబీ మరోసారి నోటీసులు ఇవ్వడాన్ని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఏసీబీ అధికారులు గతంలో ఒకసారి కేటీఆర్ ను సుదీర్ఘంగా విచారించి ఏమీ తేల్చలేకపోయిన సందర్భాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. ఫార్ములా–ఈ రేస్ సజావుగా సాగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలు జరుగకున్నా, ఎటువంటి అవినీతి చోటుచేసుకోకున్నా కేటీఆర్ ను విచారించడం చట్ట వ్యతిరేకమని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక హామీలను అమలుచేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇటువంటి కుయుక్తులు పన్నుతున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఫార్ములా–ఈ రేస్ నిర్వహించడం ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నగరానికి ప్రత్యేక పేరు ఖ్యాతి లభించి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు రావడానికి దోహదపడిందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే వారిపై అధికార పక్షం అక్రమ కేసులు బనాయిస్తూ,కక్షపూరిత రాజకీయాలకు పాల్పడడాన్ని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇటువంటి కుట్రలు, కుయుక్తులకు బీఆర్ఎస్ నాయకులు,శ్రేణులు ఎట్టి పరిస్థితుల్లోనూ భయపడబోరని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

## మండల రిపోర్టర్ పై సమీప బంధువులు దాడి.

**కూసుమంచి, జూన్ 13, మహా:** కూసుమంచి మండలంలో రిపోర్టర్ గా పని చేస్తున్న ముత్యాలగూడెం గ్రామానికి చెందిన మాతంగి భార్గవ్ పై ఆయన తరుపు బంధువులు కొందరు దాడి చేశారు. ఈ మేరకు కూసుమంచి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసిన ఎస్ఐ నాగరాజు మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ కిన్నెర ఈదమ్మ సహా ఆమె భర్త, ఇద్దరు కుమారులపై కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని ముత్యాలగూడెం గ్రామానికి చెందిన మాతంగి భార్గవ్ ఇంటికి వెళ్లిన ఆశ వర్కర్ ఈదమ్మ సదరు వ్యక్తి పై దురుసుగా మాట్లాడుతున్న నేపథ్యంలో ఇరువురి మధ్య వాదోపవాదనలు చోటు చేసుకున్నాయి. అనంతరం నాయకన్ గూడెంలో ఉన్న తన ఇద్దరు కుమారులకు రెచ్చగొట్టే ధోరణిలో చెప్పి ఒక పథకం ప్రకారం ఏపి39కెసి9126 నెంబర్ గల కారులో కత్తులు తీసుకొని ముత్యాలగూడెంలోని సదరు వ్యక్తి అద్దెకు ఉంటున్న ఇంటికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆ వ్యక్తి అక్కడ లేకపోవడంతో ఇంటి తలుపులను నెట్టుకుని ఇంట్లో ని సామాన్లను ధ్వంసం చేసి ఇంట్లో ఉన్న పిల్లలను భయభ్రాంతులకు గురి చేశారు.అంతటితో ఆగక సదరు వ్యక్తిని మరో ఇంట్లో వెతకగా అక్కడ కూడా లేకపోవడంతో రోడ్డుపై తారాస పడ్డ ఆ వ్యక్తిని అతని భార్యని కొంతదూరం వెంబడించారు. భయభ్రాంతులకు గురైన అతను, అతని భార్య జనం ఉన్న చోటికి వెళ్లగా వారి వెంట తెచ్చుకున్న కర్రలతో దాడి చేసేందుకు ప్రయత్నం చేశారు. కత్తులతో బెదిరించారు. అక్కడ ఉన్న జనం ఆయుధాన్ని (కత్తి) లాక్కొని జనం వారిని ఇలా చేయడం తప్పని అడ్డుకున్నారు. ఈ ఘటనపై బాధితుని భార్య మాతంగి మమత ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆశా వర్కర్ కిన్నెర ఈదమ్మ, ఆమె భర్త పెద్ద వీరభద్రం, కుమారులు ప్రవీణ్, ప్రదీప్ ల పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.



# ఖమ్మంలో కరోనా అనుమానాలు

## బొప్పరం వృద్ధురాలు జీజీహెచ్‌లో చికిత్స

- వైరల్ లక్షణాలు.. వైద్యుల స్పష్టత
- సూర్యాపేట వృద్ధురాలికి ఖమ్మం వైద్యులు సేవలు
- ముందస్తుగా జాగ్రత్త చర్యలు

**ఖమ్మం, మహా:** మ్మంలో కరోనా అనుమానం కలిగించే ఘటన కలవరపరిచింది. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన బొప్పరం గ్రామానికి చెందిన బుచ్చమ్మ (వయస్సు 75) అనే వృద్ధురాలు ఇటీవల కాళ్లకు తీవ్రమైన వాపులతో బాధపడుతూ ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన అక్కడి వైద్యులు ఆమెకు కరోనా సంబంధిత కొన్ని లక్షణాలు ఉన్నట్టు గుర్తించి, మెరుగైన వైద్య సహాయం కోసం ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి (జీజీహెచ్) రిఫర్ చేశారు. దీంతో ఆమెను జీజీహెచ్‌కు తరలించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచారు. అయితే జీజీహెచ్ వైద్యులు బాధితురాలిని పరిశీలించిన అనంతరం ఆమెకు కరోనా సంబంధిత లక్షణాలు స్పష్టంగా లేవని వెల్లడించారు. ఇదే సమయంలో ఆమెకు పూర్తి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. నిర్ధారణల కోసం కొన్ని పరీక్షలు చేపట్టినట్టు తెలిసింది. జగ్గినప్పటికీ కరోనా నిబంధనల మేరకు అప్రమత్తంగా ఉండే విధంగా వైద్యులు వైద్యసిబ్బంది అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఖమ్మం ప్రజల్లో ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వైరల్ జ్వరాలు, శ్వాసకోశ సమస్యలతో రోగులు ఆసుపత్రులకు చేరడం కనిపిస్తోంది. వాతావరణ మార్పుల నేపథ్యంలో జాగ్రత్తగా ఉండటం అవసరం. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ అధికారులూ, స్థానిక వైద్యాధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నచిన్న లక్షణాలకే పరీక్షలు చేయించుకోవాలని, స్వీయ జాగ్రత్తలతో వైరస్ వ్యాప్తికి తావివ్వకుండా చూడాలని కోరారు. ఈ ఘటన రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉందని నిరూపించింది. బుచ్చమ్మ ఆరోగ్యం మరింత మెరుగుపడి త్వరగా కోలుకోవాలని కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు ఆకాంక్షిస్తున్నారు. ప్రజలు సామూహిక స్థాయిలో క్రమశిక్షణతో, ఆరోగ్య నియమాలు పాటిస్తూ ముందుకు సాగితే భవిష్యత్ ప్రమాదాలను నివారించవచ్చని వైద్య వర్గాలు అభిప్రాయపడ్డాయి.

## రైతు భరోసా కొరకు దరఖాస్తులు ఇవ్వండి: ఏఓ వాణి



**కూసుమంచి, జూన్ 13,మహా:** కూసుమంచి మండలంలో కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. వానకాలం 2025%–%26 సంవత్సరానికి సంబంధించి 05.06.2025 నాటికి భూభారతిలో (ధరణి) పాస్ బుక్ పొందిన లేదా డిజిటల్ సంతకం అయిన రైతులు ఈ పథకానికి అర్హులనీ, అట్టి రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ , బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ మరియు అప్లికేషన్ ఫామ్ సమర్పించాలని కోరారు.